RNI-TELTEL/2017/72695

18 అక్టోబర్ 2022

# శుభ తెలంగాణ

మంగళవారం| మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :230

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.


## రాజీనామాతో కేసీఆర్ ప్రభుత్వాన్ని మునుగోడుకు రప్పించా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తన రాజీనామాతో కేసీఆర్ ప్రభుత్వాన్ని మునుగోడుకు రప్పించానని మునుగోడు బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మునుగోడులో ప్రచారం నిర్వహిస్తున్న ఆయన కేసీఆర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎంత మొత్తుకున్నా సీఎం కేసీఆర్ మునుగోడుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, అందుకే రాజీనామా చేశానని స్పష్టం చేశారు. ఇవాళ తనను ఓడించడానికి టీఆర్ఎస్ ప్రభుత్వానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మునుగోడులో మకాం వేశారని మండిపడ్డారు. తాను రాజీనామా చేయకపోతే వాళ్లంతా వచ్చేవాళ్లా అని, మునుగోడుకు ఇన్ని నిధులు మంజూరు అయ్యేవా

వివరాలు 2లో..

## మునుగోడు ఉప ఎన్నిక బరిలో 47 మంది అభ్యర్థులు




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ గడువు నేటితో ముగిసింది. ఈ ఉప ఎన్నికకు మొత్తం 130 మంది అభ్యర్థులు 190 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో 47 మంది నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. మిగిలిన 83 మందిలో 36 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. మొత్తంగా ఉప ఎన్నిక బరిలో 47 మంది ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.అయితే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవతో మునుగోడు ఉప ఎన్నిక బరిలో నిలిచిన 13 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. నిన్న పది మంది, ఇవాళ ముగ్గురు నామినేషన్లను ఉపసంహరించుకుని టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతు ప్రకటించారు.మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ తరపున కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీజేపీ తరపున కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి పాల్వాయి స్రవంతి రెడ్డి బరిలో ఉన్నారు. ఈ ముగ్గురి మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

# మునుగోడు ప్రచారానికి వెళ్లను

### మాతో పని లేదు.. మునుగోడులో కాంగ్రెస్ ను ఆయనే గెలిపిస్తాడు: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- **మునుగోడు ప్రచారానికి వెళ్లబోనన్న వెంకటరెడ్డి**
- **తాను హెూంగార్డునని.. ఎస్పీ స్థాయి వ్యక్తులే వెళ్తారని ఎద్దేవా**
- **తన గురించి మాట్లాడేంత స్థాయి కడియం శ్రీహరికి లేదని వ్యాఖ్య**

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడులో అన్ని పార్టీల ప్రచారం ఊపందుకుంది. టీఆర్ఎస్ ముఖ్య నేతలంతా మునుగోడులోనే తిష్టవేశారు. బీజేపీ నేతలు కూడా మునుగోడులోనే మకాం వేసి ప్రచారం సాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రచారం సైతం తమకు అందుబాటులో ఉన్న నేతలతోనే ప్రచారం సాగిస్తుంది. ముఖ్యనేతలు ఇంకా రంగంలోకి దిగకపోవడంతో ఆ పార్టీలో కొంత ఆందోళన నెలకొంది. అయితే తాజాగా మునుగోడు ఉప ఎన్నికల ప్రచారానికి వెళ్లేదేలేదని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. మునుగోడులో తన లాంటి హెూమ్ గార్డ్స్ ప్రచారం అవసరం లేదని అన్నారు. ఎస్పీ స్థాయి నేతలే అక్కడ ప్రచారానికి వెళ్తారని యెద్దేవా చేశారు. "వంద కేసులు పెట్టినా సరే సర్కార్‌ను తీసుకొస్తానని ఓ నేత చెప్పాడు. ఆయనే మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిపిస్తాడు.. నాతో ఏం పని?. నేనెప్పుడు విదేశాలకు వెళ్లేది.. కేటీఆర్‌ను అడగండి" అంటూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.



## చేనేత కార్మికులు ఓటుతో బీజేపీకి బుద్ధి చెప్పాలి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు నియోజకవర్గం పరిధిలోని చేనేత కార్మికులతో టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. చేనేత కార్మికులు ఉప ఎన్నికల్లో ఓటుతో బీజేపీకి బుద్ధి చెప్పాలని సూచించారు. చేనేత వస్త్రాలపై పన్ను వేసిన తొలి ప్రధాని

వివరాలు 2లో..

## ఎంపీ నామా నాగేశ్వరరావుకు ఈడీ షాక్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** టీఆర్ఎస్ పార్టీ ఎంపీ నామా నాగేశ్వరరావుకు ఈడీ షాకిచ్చింది. రూ.80.65కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులను ఈడీ జప్తు చేసింది. రాంచీ ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణంలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు నమోదైన కేసులో ఎంపీ నామా నాగేశ్వరరావు ఆస్తులను జప్తు చేసినట్లు ఈడీ వెల్లడించింది. ఇప్పటికే ఈ కేసులో రూ.73.74కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసినట్లు వెల్లడించింది. ప్రాజెక్టు కింద బ్యాంకు నుంచి రుణం తీసుకొని రూ.361.29 కోట్లు దారిమళ్లించినట్లు ఈడీ కేసు నమోదు చేసింది.

## సీఎం కేసీఆర్ కు జ్వరం... మరో నాలుగు రోజుల పాటు ఢిల్లీలోనే

- **గత వారం ములాయం అంత్యక్రియల కోసం యూపీ వెళ్లిన కేసీఆర్**
- **అటు నుంచి అటే ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి**
- **కేసీఆర్ ఆదేశాలతో ఢిల్లీ వెళ్లిన సోమేశ్ కుమార్, అరవింద్ కుమార్**

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఢిల్లీ పర్యటనకు వెళ్లిన తెలంగాణ సీఎం కేసీఆర్ కు సోమవారం జ్వరం వచ్చింది. గత వారం సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు ఉత్తర ప్రదేశ్ వెళ్లిన కేసీఆర్...ఆ కార్యక్రమం అనంతరం అటు నుంచి అటే ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. ఇప్పటికే వారం పాటు కేసీఆర్ ఢిల్లీలోనే ఉంటున్నారు. తాజాగా సోమవారం ఆయన జ్వరం బారిన పడటంతో మరో నాలుగు రోజుల పాటు ఆయన అక్కడే ఉండనున్నారు. సీఎం ఆదేశాల మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ లు ఢిల్లీకి వెళ్లారు.



## దమ్ముంటే నా మీద పోటీ చెయ్..


### సీఎం కేసీఆర్‌కు ఈటల సవాల్..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ముఖ్యమంత్రి కేసీఆర్ కు తమ్ముంటే నా మీద హుజూరాబాద్ లో పోటీ చేయాలని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు.ఏపీ, యూపీ, కర్ణాటకలో కేసీఆర్ డబ్బులు పంచారని ఆరోపించారు. కేసీఆర్ కు దమ్ముంటే నా హుజూరాబాద్‌లో పోటీ చేయాలి. నన్ను రమ్మంటే గజ్వేల్ వచ్చి కేసీఆర్‌ను ఢీ కొడతా అని సవాల్ విసిరారు. టీఆర్ఎస్ ను తాము కూల్చాల్సిన అవసరం లేదని%ెూ%. అదే కూలిపోతుందన్నారు. సర్వేలకు, మీడియాకు అందని రిజల్ట్ మునుగోడులో ఉంటుందని తెలిపారు. కేటీఆర్ దత్తత తీసుకుంటా అని చెప్పడం బ్రోకర్ మాటలని మండిపడ్డారు. డబ్బులు, మద్యంతో గెలవాలని కేసీఆర్

వివరాలు 2లో..

## 20న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దక్షిణ అండమాన్ దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. దీని ప్రభావంతో తెలంగాణలో రాగల మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఆవర్తన ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతం దాని పరిసర ప్రాంతాల్లోని తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఈనెల 20న మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ మరో 48 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం దాని పరిసర ప్రాంతాల్లోని నైరుతి బంగాళాఖాతంలో అది మరింత బలపడే అవకాశం ఉంది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో పంటలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కూరగాయలు, పత్తి పంట చేతికొచ్చే సమయంలో

వివరాలు 2లో..

## టీఆర్ఎస్ పిటిషన్ ను అత్యవసరంగా విచారించేందుకు నిరాకరించిన హైకోర్టు




వివరాలు 2లో..

- **మునుగోడు ఉప ఎన్నికలో కారును పోలిన గుర్తులున్నాయని టీఆర్ఎస్ పిటిషన్**
- **8 గుర్తులను తొలగించాలని కోరుతూ పిటిషన్**
- **పిటిషన్ ను రేపు విచారిస్తామన్న హైకోర్టు**

## డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నరు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడులో టీఆర్ఎస్, బీజేపీ నేతలు గెలుపు కోసం అడ్డదా రులు తొక్కుతున్నారని కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపి ంచారు. అధికారం, ధన బలంతో ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులు, మద్యం బాటిళ్లను విచ్చలవిడిగా పంచుతున్నారని మండిపడ్డారు. మునుగోడు ప్రజలు చాలా చైతన్య వంతులని..ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఓటు అనే ఆయుధంతో అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ కార్యకర్తలను కొనుగోలు చేస్తున్నరు అధికారం

వివరాలు 2లో..

## నన్ను అరెస్ట్ చేసేందుకు బీజేపీ ప్లాన్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా సీబీఐ ముందు హాజరుకానున్నారు. లిక్కర్ కేసులో సిసోడియాకు సీబీఐ సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. సోమవారం ఉదయం 11 గంటలకు సీబీఐ ప్రధాన కార్యాలయంలో తమ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కేంద్ర దర్యాప్తు సంస్థకు పూర్తిగా సహకరిస్తానన్న ఆయన.. సీబీఐ ప్రధాన కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు. సీబీఐ కార్యాలయానికి వెళ్లే ముందు సిసోడియా.. తన తల్లి కాళ్లకు

వివరాలు 2లో..



# డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారు

-మొదటి పేజి తరువాయి
, ధన బలంతో బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ కార్యకర్తలను కొనుగోలు చేయడంపై ఆ పార్టీ మునుగోడు అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట వినని వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ తమ దారికి తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి దగ్గర నుంచి మంత్రుల వరకు మునుగోడు ఓటర్లను మభ్యపెట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర మంత్రులు కూడా మునుగోడులో గ్రామాలను దత్తత తీసుకుంటూ ప్రలోభాలకు తెరతీయడం సరికాదన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. ప్రలోభాలు పెట్టి గెలిచిన నాయకుడు ప్రజలకు ఏం సేవ చేస్తారని ప్రశ్నించారు.

**మునుగోడులో ధనస్వామ్యాన్ని చూపిస్తున్నరు**

మునుగోడులో టీఆర్ఎస్, బీజేపీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని కోట్ల రూపాయలను పంచిపెడుతున్నాయని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఈ రెండు పార్టీలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. కేంద్ర మంత్రులు, సీనియర్లు మునుగోడు ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ తెలంగాణపై మిడతల దండులా దాడి చేస్తున్నారని విమర్శించారు. మంత్రి మల్లారెడ్డిని ప్రజలు నిలదీస్తున్న వీడియోను చూస్తుంటే..అసలు తెలంగాణలో ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానం కలుగుతుందన్నారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు పోటాపోటీగా కార్లు, మోటార్ సైకిళ్లు, బంగారం, డబ్బును పంచుతూ ఓట్లను కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని తెలిపారు. దీనిపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...



(కాప్రా /శుభ తెలంగాణ)కాప్రా గాంధీనగర్ కు చెందిన స్మశాన వాటికలో దీపావళి పండుగ నేపథ్యంలో గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిహెచ్ఎంసి సిబ్బంది సహకారంతో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరచడం జరిగింది .ఈ కార్యక్రమంలో గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. మహేష్, ఏం బిక్షపతి, ఎన్ కుమార్, జి.సత్తయ్య, ఎన్ దశరథ్, శానిటేషన్ సిబ్బంది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులు ఓటుతో బీజేపీకి బుద్ధి చెప్పాలి

-మొదటి పేజి తరువాయి
మోదీనే అని తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు మోదీ ప్రభుత్వం రద్దు చేసిందని ధ్వజమెత్తారు. పొదుపు, బీమా పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలను బీజేపీ రద్దు చేసిందన్నారు. నేతన్నల భవిష్యత్‌ను బీజేపీ అగమ్యగోచరంగా మారుస్తున్నదని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా బడ్జెట్ ఇచ్చి నేతన్నలను ఆదుకుంటోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## టీఆర్ఎస్ పిటిషన్ ను అత్యవసరంగా విచారించేందుకు నిరాకరించిన హైకోర్టు

-మొదటి పేజి తరువాయి
మునుగోడు ఉప ఎన్నికలో అభ్యర్థులకు ఎన్నికల సంఘం కేటాయించిన గుర్తులు ఓటర్లను తికమకకు గురి చేసే అవకాశం ఉందని టీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. కారు మాదిరి మరికొన్ని గుర్తులు ఉన్న నేపథ్యంలో ఓటర్లు కన్ఫ్యూజన్ కు గురి కావచ్చని, దీనివల్ల తమ ఓట్లు ఇతరులకు పడే అవకాశం ఉందనే భావనలో ఉంది. ఈ నేపథ్యంలో, మునుగోడులో గుర్తులపై హైకోర్టులో టీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసింది. కారును పోలిన 8 గుర్తులను తొలగించాలని పిటిషన్ లో కోరింది. అయితే ఈ పిటిషన్ అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని... రేపు విచారణ జరుపుతామని చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్ అన్నారు. చపాతీ రోలర్, డోలీ, రోడ్ రోలర్, కెమెరా, సబ్బు, టీవీ, మిషన్, ఓడ గుర్తులు టీఆర్ఎస్ గుర్తును పోలి ఉన్నాయని.. వీటిని తొలగించాలని తొలుత ఈసీకి టీఆర్ఎస్ లేఖ రాసింది. అయితే ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో హైకోర్టులో ఈరోజు లంచ్ మోషన్ పిటిషన్ ను దాఖలు చేసింది. దీనిపై రేపు హైకోర్టు ఎలాంటి తీర్పును వెలువరిస్తుందో వేచి చూడాలి.

## రాజీనామాతో కేసీఆర్ ప్రభుత్వాన్ని మునుగోడుకు రప్పించా

-మొదటి పేజి తరువాయి
అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఇవాళ దేశం మొత్తం మునుగోడు వైపే చూస్తోందని, ఇదంతా తాను రాజీనామా చేయడం వల్లేనని చెప్పారు. ఈ ఎనిమిదేళ్లలో కేసీఆర్ రాష్ట్రాన్ని దోచుకున్నారని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. తనను ప్రశ్నిస్తారని భావించిన కేసీఆర్.. 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గొర్రెలను కొన్నట్లు కొన్నారని మండిపడ్డారు. నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్రూం ఇండ్లు, కేజీ టూ పీజీ, రుణ మాఫీ, సీసీ రోడ్లు, ఉద్యోగాలు అంటూ ఎన్నికల సమయంలో హామీలిచ్చిన కేసీఆర్.. గెలిచాక ప్రజలను మోసం చేశారని ఫైర్ అయ్యారు. గ్రామానికి 20 ఇండ్లు ఇవ్వలేదు గానీ... 20 బెల్ట్ షాపులు మాత్రం ఇచ్చారని, బంగారు తెలంగాణ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికలో తనను ఓడించడానికి 100 మంది కౌరవులు వచ్చారని టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి మండిపడ్డారు. టీఆర్ఎస్ కండువా కప్పుకోవాలని, లేకుంటే కేసులు పెట్టి జైలులో పెడుతామని బీజేపీ సర్పంచులు, ఎంపీటీసీలను బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక కేసీఆర్ ను ఫాంహౌజ్ నుంచి గల్లా పట్టి లాక్కొస్తామని రాజగోపాల్ రెడ్డి హెచ్చరించారు.

## 20న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

-మొదటి పేజి తరువాయి
వానలు పడటంతో కాయలు కుళ్లిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఇక హైదరాబాద్ లో అయితే వాతావరణం విచిత్రంగా ఉంటుంది. ఉదయం మబ్బుల్లో సూర్యుడు దాగుడు మూతలు ఆడుతున్నట్టు కనిపిస్తున్నాడు. అలా వచ్చి..ఇలా వెళ్లిపోతున్నాడు. ఇక సాయంత్రం అయిందంటే చాలు నగరంలోని ఏదో ఒక ప్రాంతంలో వర్షం దంచికొడుతోంది. కొన్ని ప్రాంతాల్లో అయితే వర్ష బీభత్సానికి రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్ని చోట్ల అయితే వరద ఉధృతికి బైక్ లు కొట్టుకుపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.రాష్ట్రంలో వద్దంటే వానలు పడుతున్నాయి. మబ్బు కనిపిస్తే చాలు వాన వచ్చి వాలిపోతుందా అన్నట్టు దంచికొడుతోంది. చెరువులు, కుంటలు అలుగు పోస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో చెరువులు మత్తడి దూకడంతో పంట పొలాలు నీటమునిగిపోతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించడంతో రోడ్లు దెబ్బతిన్నాయి. దీంతో పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు ముమ్మరం చేసి రోడ్ల మరమ్మతులు చేపడుతున్నారు. రోడ్లు దెబ్బతినడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## కేసీఆర్ పై మండిపడ్డ డీకే అరుణ



ఓటమి భయంతోనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై టీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలు చేస్తోందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్ మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబాన్ని అంతం చేయడానికే రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేశారని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ విలువలు లేని రాజకీయాలు చేస్తోందన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామాతోనే మునుగోడు నియోజకవర్గానికి నిధులు వస్తున్నాయని చెప్పారు. నియోజకవర్గం అభివృద్ధి కోసమే రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేశారని, ఆయన రాజీనామాతోనే 'గట్టుప్పల్' ను కేసీఆర్ మండలంగా ప్రకటించారని చెప్పారు. ఉప ఎన్నికలో ఓడిపోతామనే అభద్రతా భావంతో టీఆర్ఎస్ నాయకులందరూ మునుగోడు నియోజకవర్గంలో వాలిపోయారని మండిపడ్డారు. టీఆర్ఎస్ పరిపాలనలో ప్రచారం తప్ప ఏమీ లేదన్నారు. మునుగోడు తీర్పే తెలంగాణకు కీలక మలుపు అని చెప్పారు. మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన ఎన్నిక ప్రచారంలో కోమటిరెడ్డి లక్ష్మీతో కలిసి డీకే అరుణ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీలోనే ఎందుకు మకాం వేశారని డీకే అరుణ అన్నారు. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ)కి భయపడం అని చెప్పేవాళ్లకు ఎందుకు భయం పట్టుకుందని ప్రశ్నించారు. తమ కూతురు, ఎమ్మెల్సీ కవితను తీసుకుని ఢిల్లీకి వెళ్లి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వివిధ సంక్షేమ పథకాల పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. 'ధరణి' పేరుతో పెద్ద ఎత్తున భూ కుంభకోణం జరిగిందని చెప్పారు. కేసీఆర్ అవినీతి ఎప్పుడో ఒక్కసారి తప్పనిసరిగా బయటపడుతుందన్నారు. మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని చెప్పి మంత్రి కేటీఆర్ మరోసారి మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదన్నారు.

## భూ బాధితురాలు శివమ్మకు న్యాయం అండగా జిల్లా యంత్రాంగం

- అక్రమ పట్టా మార్పిడిని రద్దు చేసి శివమ్మ పేరిట మార్చిన 27.34 ఎకరాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న శివమ్మ కుటుంబ సభ్యులు
- అక్రమాలను సహించబోము
- ......జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి, అక్టోబర్ 17:** అమాయకులైన రైతుల భూములను తప్పుడు ధ్రువ పత్రాలతో ఇతరుల పేరిట పట్టా మార్పిడికి పాల్పడటం లాంటి అక్రమాలు చేస్తే ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు.జిల్లాలో ఇటీవల రాయికోడ్ మండలం నాగన్ పల్లికి చెందిన పట్లోళ్ళ శివమ్మ పేరిట సర్వేనెంబర్ 198 లో గల 27.34 ఎకరాల భూమిని తహసిల్దార్ ఆమె బ్రతికుండగానే ఇతరుల పేరిట పట్టా మార్పిడి చేసినట్లు సెప్టెంబర్ 21న శివమ్మ తమ దృష్టికి తీసుకు వచ్చిందన్నారు. ఇట్టి విషయమై వెంటనే విచారణ చేయగా, సంబంధితురాలి భూమి పౌతి నిబంధనలకు విరుద్ధంగా పౌతీచేసినట్లు రుజువైందన్నారు. అట్టి నివేదికను ప్రభుత్వానికి సమర్పించామన్నారు.పూర్తి నివేదిక మేరకు ప్రభుత్వం శివమ్మ భూమిని ఆమె పేరుట చేయడానికి ఆదేశాలు జారీ చేసిందన్నారు.ఆ మేరకు ఇతరుల పేరిట పట్టా మార్పిడి చేసిన భూమిని రద్దు చేసి తిరిగి పట్లోళ్ల శివమ్మ పేరిట పట్టా చేసినట్లు కలెక్టర్ వివరించారు.అక్రమాలకు పాల్పడిన శేరి అంజమ్మ,ఆమె కుమారుల పై చట్ట ప్రకారం చర్యలు చేపట్టా మని,ఇప్పటికే సంబంధిత తహశీల్దారు ను సస్పెండ్ చేసామని, సిబ్బంది పై చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. చెప్పలేనంత ఆనందంగా ఉంది.. పట్లోల్ల శివమ్మ పోయిందనుకున్న నా భూమిని నా పేరిట మార్చిన ప్రభుత్వానికి,జిల్లా కలెక్టర్ కు రుణపడి ఉంటానని పట్లోల్ల శివమ్మ పేర్కొన్నారు.భూమి ఇతరుల పేరిట మారిన విషయాన్ని జిల్లా కలెక్టర్ గారికి తెలుపగానే వెంటనే స్పందించి వెంట వెంటనే అన్ని విధాల చర్యలు తీసుకున్నారు.రోజు నిద్ర కూడా పోవడం లేదని,ఏమైతుందో ఏమోనని భయపడుతున్న నాకు, నా కుటుంబానికి దిగులుపెట్టుకోవద్దని,నీ భూమి ఎక్కడికీ పోదు.నీ భూమిని కాపాడే బాధ్యత నాదని కలెక్టర్ బరోసా నిచ్చా రని,అన్న మాట ప్రకారం నా భూమి నా పేరిట మార్చారు. ఇంత తొందరగా( ఒక నెల లోపే) పోయిందని అనుకున్న భూమి నాది నాకు వచ్చేలా, మా వెన్నంటి ఉండి ధైర్యాన్ని అందించిన అధికారులకు అందరికీ ఆమె హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## కోమటిరెడ్డి బ్రదర్స్ అహంకారం వల్లే బైపోల్

కోమటిరెడ్డి బ్రదర్స్ వల్లే కాంగ్రెస్ సర్వనాశనం అయ్యిందని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి ఆరోపించారు. కడియం శ్రీహరి గురించి మాట్లాడేంత స్థాయి తనది కాదని, ఆ పని ఎమ్మెల్యే రాజయ్య చూసుకుంటారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కడియం స్పందించారు. వాళ్లు కోమటిరెడ్డి బ్రదర్స్ కాదని.. కోవర్ట్ బ్రదర్స్ అని మండిపడ్డారు. తన పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరఫున ప్రచారం చేయకుండా తన తమ్ముడికి పరోక్షంగా సహకరిస్తున్న వెంకట్ రెడ్డి కోవర్ట్ కాదా అని ప్రశ్నించారు. కోమటిరెడ్డి బ్రదర్స్ అహంకారం, బీజేపీ అధికార దాహం వల్లే ఇవాళ మునుగోడు బైపోల్ వచ్చిందని చెప్పారు.
మోడీ ఎనిమిదేళ్ల పాలనలో దేశం అన్ని విభాగాల్లో అధోగతి పాలయ్యిందని, దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని చెప్పారు. బీజేపీ పాలనలో బడుగు, బలహీన వర్గాల జీవితాలు నాశనం అయ్యాయని ఆరోపించారు. మునుగోడులో బీజేపీకి ఓట్లు అడిగే నైతిక హక్కులేదని శ్రీహరి చెప్పారు.

## దమ్ముంటే నా మీద పోటీ చెయ్.. సీఎం కేసీఆర్‌కు ఈటల సవాల్..

-మొదటి పేజి తరువాయి
అనుకుంటున్నారని%ూ% అదంతా కలన్నారు. టీఆర్ఎస్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన మునుగోడులో గెలిచేది బీజేపీ నే అని ఈటల అన్నారు. రాత్రికిరాత్రి పోస్టరన్లు అంటించి అసత్య ప్రచారాలు చేస్తున్నారని వీటన్నిటికీ ప్రజలే తమ ఓటుతో బుద్ధి చెబుతారన్నారు.

## ఓఎంసీ కేసులో కీలక పరిణామం... డిశ్చార్జీ పిటిషన్లన్నీ కొట్టివేత

- సుప్రీంకోర్టు ఆదేశాలతో ఓఎంసీ కేసు విచారణలో వేగం
- మంత్రి సబిత, ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మీల డిశ్చార్జీ పిటిషన్లను కొట్టేసిన సీబీఐ కోర్టు
- క్రుపానందం, వీడీ రాజగోపాల్, అలీఖాన్ పిటిషన్లూ కొట్టివేత
- నిందితులపై అభియోగాల నమోదును 21కి వాయిదా వేసిన కోర్టు

కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి కీలక నిందితుడిగా నమోదైన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో సోమవారం ఓ కీలక పరిణామం చోటుచేస్నుకుంది. ఈ కేసు విచారణ నుంచి తమ పేర్లను తప్పించాలంటూ నిందితులు దాఖలు చేసిన అన్ని డిశ్చార్జీ పిటిషన్లను నాంపల్లిలోని సీబీఐ ప్రత్యేక కోర్టు సోమవారం కొట్టివేసింది. ఈ మేరకు ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలంగాణ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి. ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మీ, రిటైర్డ్ అధికారులు క్రుపానందం, వీడీ రాజగోపాల్, గాలి జనార్ధన్ రెడ్డి పీఏ అలీఖాన్ లు దాఖలు చేసుకున్న డిశ్చార్జీ పిటిషన్లను సీబీఐ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో దాఖలు చేసిన డిశ్చార్జీ పిటిషన్ ను గాలి జనార్ధన్ రెడ్డి గతంలోనే ఉపసంహరించుకున్నారు.ఇదిలా ఉంటే... మొన్నటిదాకా ఎలాంటి పురోగతి లేని ఓఎంసీ కేసుపై ఇటీవలే సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నాంపల్లిలోని సీబీఐ కోర్టు ఈ కేసు విచారణలో వేగం పెంచింది. నిందితుల డిశ్చార్జీ పిటిషన్లను కొట్టేసిన సీబీఐ కోర్టు...నిందితులపై అభియోగాల నమోదుకు సంబంధించిన విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది.

## నన్ను అరెస్ట్ చేసేందుకు బీజేపీ ప్లాన్

-మొదటి పేజి తరువాయి
నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు.అంతకుముందు బీజేపీపై ట్విటర్ వేదికగా సిసోడియా తీవ్ర విమర్శలు చేశారు. తనను గుజరాత్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా.. నకిలీ కేసులో అరెస్టు చేసేందుకు బీజేపీ ప్లాన్ చేసిందని విమర్శించారు. "రానున్న రోజుల్లో నేను గుజరాత్ ఎన్నికల ప్రచారానికి వెళ్లాల్సి ఉంది. నన్ను ఆపడమే వారి ఉద్దేశం. బీజేపీకి ఓటమి భయం పట్టుకుంది. బీజేపీ ప్లాన్‌లో భాగంగా నన్ను నకిలీ కేసులో అరెస్టు చేయనున్నారు. గతంలో నేను గుజరాత్ వెళ్లినప్పుడు ఢిల్లీ తరహా పాఠశాలను నిర్మిస్తానని అక్కడి ప్రజలకు మాట ఇచ్చాను. అది కొందరికి నచ్చడం లేదు. నన్ను జైలుకు పంపడంతో ఎన్నికలు ఆగవు. రానున్న రోజుల్లో ఆ ఎన్నికలు ఉద్యమంలా మారనున్నాయి" అంటూ సిసోడియా బీజేపీపై విమర్శలు చేశారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
18 అక్టోబర్ 2022
www.subhatelangana.in



# కాంగ్రెస్ పార్టీ జమ్ముల కృష్ణారెడ్డి 28వ వర్ధంతి వేడుకలు.





● ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్లు పంపిణీ.

గూడూరు మండలంలో జమ్ముల కృష్ణ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు స్మరించుకుని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి కాంగ్రెస్ శ్రేణులు పేషేంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు జమ్ము కృష్ణారెడ్డి సతీమణి హేమలత రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సునావత్ రమేష్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి , మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంటి స్వామి, గూడూరు ఉప సర్పంచ్ శివరాత్రి సంపత్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండీ రసూల్, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలమందల శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తండా ఏకాంబరం గౌడ్, సిటీ యూత్ అధ్యక్షులు మండల మల్లేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాస మల్ల యాకయ్య, గోపగాని. యాదగిరిఎలుకట్టే వెంకన్న , చిట్టి. శ్రీనివాస్, చిట్టి. కట్టయ్య, సమ్మెట శ్రీనివాస్, తంగెళ్ళపల్లికృష్ణ ,దోమ. ఉపేందర్, సుఖ్యా. నాయక్, సుందర్, ప్రభాకర్, యూత్ నాయకులు దోమ. సతీష్, సప్పట్ల రాములు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా గాంధీభవన్లో పోలింగ్

● ఓటు హక్కును వినియోగించుకున్న టిపిసిసి ప్రతినిధులు

● మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి యువ నాయకులు చిలక మధుసూదన్ రెడ్డి






కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా గాంధీభవన్లో నిర్వహించిన పోలింగ్ కేంద్రంలో సోమవారం ఉదయం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి టిపిసిసి ప్రతినిధులుగా ఉన్న మాజీ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిలుక మధుసూదన్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.. ఇట్టి ఎన్నికల ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ లో అంతర్గత ప్రజాస్వామ్యం ఉందనడానికి ఇది ఒక ఉదాహరణ అని తెలపడం జరిగింది. అలాగే మునుగోడులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి రెడ్డి అధిక మెజార్టీతో గెలుపు ఖాయం. మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా మళ్లీ రెపరెపలాడాలి అని అన్నారు.

## రంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ వినతి పత్రం

● ఇబ్రహీంపట్నం చెరువు అలుగు వెళ్లడంతో పూర్తిగా ధ్వంసం అయినా నాలా

● సాగర్ హైవే నుండి హైదరాబాద్ వెళ్లడానికి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు

●ఉప్పరిగూడ గేటు వద్ద రాకపోకలకు వీలుగా బ్రిడ్జి నిర్మాణం కోసం



ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు నిండి పెద్ద ఎత్తున అలుగు దూకడం అడిషనల్ కలెక్టర్ తిరుపతి రావు వినతి పత్రం లన సాగర్ హైవే నుండి ఉప్పరిగూడ గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచి పోవడం వలన ఇబ్రహీంపట్నం మరియు హైదరాబాద్ వెళ్లడానికి గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఉప్పరిగూడ గేటు వద్ద రాకపోకలకు వీలుగా బ్రిడ్జి నిర్మాణం చేయగలరని సోమవారం రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ " తిరుపతి రావు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెరాసా (బిఆర్ఎస్) పార్టీ మాజీ మండలాధ్యక్షులు బోసుపల్లి విరేష్ కుమార్ , మడుపు వెంకటేష్ , ఓరుగంటి రాములు , బుట్టి మహేందర్ ముదిరాజ్, కొంగరి శ్రీకాంత్ , నరాల జంగయ్య , నర్కుడి ప్రశాంత్ కుమార్ పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డిని కలిసిన ఆకాశవాణి కేంద్ర కార్యక్రమ నిర్వహణ అధికారి



**మార్కాపురం :** మార్కాపురం ఆకాశవాణి కేంద్ర కార్యక్రమం నిర్వహణ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రశాంత్ కిరణ్ సోమవారం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇప్పటి వరకు ప్రోగ్రాం ఆఫీసర్ గా పని చేసిన సుధాకర్ మోహన్ బదిలీ పై తిరుపతి కేంద్రానికి వెళ్లారు. ఆయన స్థానం లో ప్రశాంత్ బాధ్యత లు స్వీకరించారు. ఎమ్మెల్యే ను కలిసిన అనంతరం ప్రశాంత్ కిరణ్ మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతంలో కవులు కళాకారులకు ప్రోత్సాహం అందించడం జరుగుతుందని చెప్పారు. నాణ్యమైన ప్రసారాలను ప్రజలకు ప్రసారం చేస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని వివిధ కార్యక్రమాలను అందిస్తున్నామన్నారు. ప్రతిరోజు రైతుల కోసం కిసాన్ వాణి కార్యక్రమాన్ని రాత్రి 7:15 కు ప్రసారం చేస్తున్నామన్నారు. యువత కోసం ప్రతిరోజు ఉదయం 7.45 నిమిషాలకు భావలహరి కార్యక్రమాన్ని అలాగే 9 గంటల ఐదు నిమిషాలకు శ్రోతల కోసం హలో ఎఫ్ ఎం ఫోన్ ఇన్ ఫిల్మ్ సాంగ్స్ కార్యక్రమాన్ని ప్రసారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9.40 కి మహిళలు కోసం మహిళా భారతి ప్రతి ఆదివారం చిన్నారుల కోసం బాలనందం ప్రోగ్రాం లు ప్రసారం చేస్తున్నామన్నారు. ప్రసార భారతి న్యూస్ ఒన్ ఎయిర్ యాప్ ద్వారా మార్కాపురం కేంద్ర ప్రసారాలు సెల్ ఫోన్ లో దేశం లో ఎక్కడి నుంచి అయిన వినవచ్చన్నారు.

## మేయర్ ను కలిసిన మాజీ కార్పొరేటర్

### ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్




**ఎల్బీనగర్ :** జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని తన కార్యాలయంలో బీఎన్.రెడ్డినగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ లోని భూలక్ష్మీనగర్ కాలనీలో మహిళా బిల్డింగ్ నిర్మాణం, బిఎన్.రెడ్డినగర్ డివిజన్ లోని గాయత్రి బ్యాంక్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి మేయర్ గద్వాల విజయలక్ష్మిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అందుకు మేయర్ సానుకూలంగా స్పందించినట్లు ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ అన్నారు. అనంతరం మేయర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్యాంక్ కాలనీ అధ్యక్షురాలు సరస్వతి, భూలక్ష్మీనగర్ కాలనీ అధ్యక్షురాలు విజయ, కాలనీవాసులు పుష్ప,పద్మ దామోదర్ రెడ్డి, విజయలక్ష్మి,యుగల రాజ్యలక్ష్మి,దామోదర్ రెడ్డి, శ్రీధర్,పలు కాలనీల మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ మెకానిక్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా షేక్ మస్తాన్



**తల్లాడ :** తెలంగాణ రాష్ట్ర మెకానిక్ యూనియన్ మహాసభ సిద్దిపేటలో సోమవారం జరిగింది ఈ మహాసభలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కు చెందిన షేక్ మస్తాన్ ను తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈసంధర్భంగా షేక్ మస్తాన్ మాట్లాడుతూ మెకానికుల జీవితాలు చాలా దుర్భర స్థితిలో ఉన్నాయన్నారు ఇప్పుడు వచ్చినటువంటి B S 6 టెక్నాలజీ కనుగుణంగా మెకానిక్ సోదరులకు ప్రభుత్వమే ఆటోమొబైల్ రంగం యాజమాన్యంతో మాట్లాడి B S 6 ట్రైనింగ్ లు ఇచ్చి వారికి అవగాహన కల్పించాలన్నారు, అంతేకాకుండా ప్రతి మండల కేంద్రంలో మెకానికుల కోసం కమ్యూనిటీ హాలును ఏర్పాటు చేయాలని అర్హులైన ప్రతి మెకానిక్ డబల్ బెడ్ రూమ్ ఇల్లును ఇవ్వాలని మెకానికులు దుమ్ము దులి ఆయిల్ మధ్య పని చేస్తూ అనేక వ్యాధులతో బాధపడుతున్నారు ప్రతి మెకానిక్ సోదరుడికి ప్రభుత్వమే హెల్త్ కార్డు ఇప్పించి కార్పొరేట్ హాస్పిటల్లో కూడా వైద్యం చేయించుకునేలా ఏర్పాటు చేయాలి ప్రతి మెకానిక్ కార్మికుని అసంఘటిత కార్మికుడిగా గుర్తించి భవన నిర్మాణ కార్మికులకు ఎలా అయితే భీమా ఇస్తున్నారు అలానే ప్రతి మెకానిక్ సోదరుడికి ప్రభుత్వమే భీమా కల్పించాలని కోరారు మెకానికుల ద్వారా ఆటోమొబైల్ రంగానికి పన్ను ద్వారా కొన్ని వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందన్నారు కానీ మెకానికల్ పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు మెకానికుల శ్రేయస్సు కోసం మెకానికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## ఒగ్గు కథ కళాకారుల జిల్లా మహాసభ లను జయప్రదం చేయండి

● కే లింగయ్య, ఒగ్గు కథ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు




**వరంగల్ :** ఈనెల 18న హనుమకొండలో ఒగ్గు కథ కళాకారుల జిల్లా మహాసభకు ఒక కళాకారులందరూ అధిక సంఖ్య లో హాజరై జయప్రదం ..చేయాలని ఒగ్గు కథ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు. కాడబోయిన లింగయ్య, జిల్లా నాయకులు కుండే సాంబయ్య, సామాజి ఓదెలు. మంగ బీరయ్య ,పిలుపునిచ్చారు. ఈరోజు హనుమకొండ ,రామ్ నగర్ లో మహా సభ కరపత్రం ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా ఒగ్గు కథని నమ్ముకు ని ఆధారపడి జీవిస్తున్న వీరికి ప్రభు త్వం నుండి ఎలాంటి సంక్షేమ పథ కాలలో అమలు కావడం లేదు కొద్ది మంది సినీ పరిశ్రమకు చెందిన వారికి ప్రభుత్వం కోట్లాది రూపాయ లు అనేక రూపాల్లో ఇస్తున్నాయని కానీ మమ్మల్ని ప్రభుత్వాలు విస్మరి స్తున్నాయని లింగయ్య అన్నారు కళా రోజురోజుకు సినిమా సీరియల్ ప్రభావములంగా కళా అంతరించి పోతున్న తరుణంలో ఒగ్గు కథను ప్రభుత్వం ఆదుకోవాలని వీరికి గుర్తింపు కార్డులు సంక్షేమ పథకాల ప్రచారంలో మీకు అవకాశం ఇవ్వాల ని ఉచిత బస్సు పాసులు అందిం చాలని సాంస్కృతిక శాఖలో వీరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తదితర డిమాండ్స్ తో ఈ మహా సభ తీర్మానం చేయబో తుం దని తెలిపారు ఈ మహాసభ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని కళాకారులందరూ 10 గంటలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పొన్నం కొమురెల్లి లింగయ్య అనీల్ రాజు రాజయ్య, శివ, తదితరులు ..

## అంతా మా ఇష్టం



**హైదరాబాద్ :** డోర్నకల్ పట్టణ కేంద్రంలోని ఫెర్టిలైజర్ షాపు లోడింగ్ అన్లోడింగ్ తో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా ప్రజలు రాత్రి 10 గంటల నుండి ఉదయం 7 గంటల వరకు ఎలాంటి లోడింగ్ అన్ లోడింగ్ చేయకూడదని నిబంధనలు ఉన్న సదరు షాపు యజమానులు పట్టించుకోకుండా అంతా మా ఇష్టం మమ్మల్ని అడిగేది ఎవరు అనే విధంగా రోడ్డు కు అడ్డంగా లారీలు అపి అన్లోడింగ్ చేస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయంతో ప్రజలు ఇబ్బందిపడుతున్న పోలీసులు పట్టించుకోకపోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు

## ఉపాధి హామీ చట్టం లో మార్పులతో కూలీలాకు ఉరితాడు

● కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన అదునాతన సాఫ్ట్ వేర్ వలన ఉపాధి కూలీలాకు తీవ్ర ఇబ్బంది

● బీజేపీ ప్రభుత్వం తెచ్చిన మార్పుల వలన కూలి డబ్బులు నేటికీ వేల మందికి అందని పరిస్థితి

● ఈవిధానం వలన జిల్లాలో 20000 వేల పనిదినాలు తగ్గినవి

● ఈవిధనాలు రద్దు చేసి పాత పద్దతినే కొనసాగించాలి



**హైదరాబాద్ :** ఏఐఏడబ్ల్యూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి అంజయ్య సోమవారం యాచారం లో పత్రిక మిత్రుల సమవేశంలో మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఉపాధిహామీ చట్టం కూలీలకు వరం లాంటిది ఇట్లాంటి చట్టాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం కూలీలకు దూరం చేసే కుట్ర చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం. ప్రభుత్వ రంగా సంస్థలాన్ని కార్పొరేట్ శక్తులకు అప్ప చెప్పు తున్న కారణంగా కార్మికులు రోడ్డున పడుతున్నారు పోరాడి సాధించుకున్న చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. అలాగే కొట్లాడి పేదలకు ఆకలితిరుస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని వదలకుండా ఇందులో అధునాతన సాఫ్ట్ వేర్ కొత్తవిధానాలు తెచ్చిన వంకతో ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తుంది. ఈ విధానాల వలన కూలీలకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుంది పొమ్మనలేక పొగ పెట్టినట్లు ఉంది ప్రభుత్వ తీరు

1. కూలీలు ఉదయం సాయంత్రం పనులకు హాజరు కావాలని. రెండు పూటలు ఫోటోలు ఉదయం మధ్యాహ్నం ఫోటోలు తీసి అప్ లోడు చేయాలనీ నిబంధన పెట్టడం తో క్షేత్రస్థాయిలో సిగ్నల్స్ సరిగ్గా రాక ఫోటోలు అప్లోడ్ కాక సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు ఈ పద్ధతి కూలీలకు అటు సిబ్బందికి ఇబ్బందిగా అసౌకర్యంగా ఉంది. ఉపాధి పనిలో రైతులకు కల్లాలను నిర్మిస్తున్నది కేంద్ర ప్రభుత్వం దీన్ని తొలగించింది .

2. గతంలో గ్రామాలలాల్లో ఎన్ని పనులైన చేసేవారు. ఇందులో వృద్దులు వికలాంగులు పని చేసే వారు కేంద్రం ప్రభుత్వం తెచ్చిన మార్పు వలన వీరు రోడ్డున పడతారు ఇప్పుడు చేపడుతున్న పనులు ఒక్కటి పూర్తి ఐతేనే మరో పని చేయాలనే నిబంధన ఈ పద్ధతి వలన పనుల్లో తీవ్ర జాప్యం జరిగి కూలీలకు పెద్దఎత్తున నష్టం జరుగుతుంది కావునా కేంద్ర ప్రభుత్వం అధునాతన సాఫ్ట్ వేర్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతినే కొన సాగించాలి లేదంటే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తాము అని అన్నారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
18 అక్టోబర్ 2022
www.subhatelangana.in



# ముంపు బాధితులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- మెట్ట ప్రాంతంలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలి
- న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి మోరా రవి



**భద్రాద్రి కొత్తగూడెం** : గత మూడు నెలల కిందట గోదావరి ముంపుకి గురైనటువంటి ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు మెట్ట ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం చేపట్టి హామీని నిలబెట్టుకోవాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బూర్గంపాడు మండలం సారపాక లో ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా కమిటీ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన గోదావరి వరద బాధితుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. గోదావరి వరదలకు వివిధ కాలనీల్లో నివాసాలు మొత్తం నిండా మునిగిపోయి సామాన్లు కొట్టుకుపోయి తీవ్ర నష్టం జరిగి ప్రజలు కట్టుబట్టలతో బయటపడి నిరాశ్రయులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి ముంపు ఏరియల్ సర్వే కి వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ముంపు బాధితులకి మెట్ట ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం చేసి ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం కై బూర్గంపాడు మండలంలో ప్రజలు రాజకీయాలకు అతీతంగా గత 65 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నా కనీసం అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోకపోవడం వరద బాధితుల పట్ల నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. ప్రైవేట్ కంపెనీలకు వ్యక్తులకు విచ్చలవిడిగా భూములు ధారధత్తం చేస్తున్న ప్రభుత్వం, నిండా మునిగి ఉంటానికి ఇల్లు లేకుండా ఉన్నటువంటి ప్రజలకు ఇవ్వడానికి ప్రభుత్వ పెద్దలకు మనసు రావడం లేదని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి బూర్గంపాడు మండల గోదావరి ముంపు ప్రాంత ప్రజల సమస్యను పరిష్కరించి , ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, గోదావరి ముంపు బాధితులకి న్యాయం చేయాలని, లేనిపక్షంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సమస్య పరిష్కారం కోసం ఆందోళన ఉదృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కుంజ కృష్ణ, ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా కమిటీ నాయకులు వైఎస్ రెడ్డి, పి డి ఎస్ యు జిల్లా నాయకులు రామకృష్ణ, రాములు, రవి ,ఆర్.లక్ష్మి , అనంత అనంతలక్ష్మి, వహీద్ పాషా, రఫీ,మురళి,వర్మ.రమాదేవి, జ్యోతి, ముంతాజ్, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# భూ బాధితురాలు శివమ్మకు న్యాయం

- అండగా జిల్లా యంత్రాంగం
- అక్రమ పట్టా మార్పిడిని రద్దు చేసి శివమ్మ పేరిట మార్చిన 27.34 ఎకరాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న శివమ్మ కుటుంబ సభ్యులు
- అక్రమాలను సహించబోము
- ....జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



**హైదరాబాద్** : అమాయకులైన రైతుల భూములను తప్పుడు ధ్రువ పత్రాలతో ఇతరుల పేరిట పట్టా మార్పిడికి పాల్పడటం లాంటి అక్రమాలు చేస్తే ఉపేక్షించబోమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు.జిల్లాలో ఇటీవల రాయికోడ్ మండలం నాగన్ పల్లికి చెందిన పట్లోళ్ళ శివమ్మ పేరిట సర్వేనెంబర్ 198 లో గల 27.34 ఎకరాల భూమిని తహసిల్దార్ ఆమె బ్రతికుండగానే ఇతరుల పేరిట పట్టా మార్పిడి చేసినట్లు సెప్టెంబర్ 21న శివమ్మ తమ దృష్టికి తీసుకు వచ్చిందన్నారు. ఇట్టి విషయమై వెంటనే విచారణ చేయగా, సంబంధితురాలి భూమి పౌతి నిబంధనలకు విరుద్ధంగా పౌతీచేసినట్లు రుజువైందన్నారు. అట్టి నివేదికను ప్రభుత్వానికి సమర్పించామన్నారు.

పూర్తి నివేదిక మేరకు ప్రభుత్వం శివమ్మ భూమిని ఆమె పేరుట చేయడానికి ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఆ మేరకు ఇతరుల పేరిట పట్టా మార్పిడి చేసిన భూమిని రద్దు చేసి తిరిగి పట్లోళ్ల శివమ్మ పేరిట పట్టా చేసినట్లు కలెక్టర్ వివరించారు.

అక్రమాలకు పాల్పడిన శేరి అంజమ్మ,ఆమె కుమారుల పై చట్ట ప్రకారం చర్యలు చేపట్టా మని,ఇప్పటికే సంబంధిత తహశీల్దారు ను సస్పెండ్ చేసామని, సిబ్బంది పై చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. చెప్పలేనంత ఆనందంగా ఉంది.. పట్లొల్ల శివమ్మ పోయిందనుకున్న నా భూమిని నా పేరిట మార్చిన ప్రభుత్వానికి,జిల్లా కలెక్టర్ కు రుణపడి ఉంటానని పట్లోల్ల శివమ్మ పేర్కొన్నారు. భూమి ఇతరుల పేరిట మారిన విషయాన్ని జిల్లా కలెక్టర్ గారికి తెలుపగానే వెంటనే స్పందించి వెంట వెంటనే అన్ని విధాల చర్యలు తీసుకున్నారు.రోజు నిద్ర కూడా పోవడం లేదని,ఏమైతుందో ఏమొనని భయపడుతున్న నాకు, నా కుటుంబానికి దిగులుపెట్టుకోవద్దని,నీ భూమి ఎక్కడికీ పోదు.నీ భూమిని కాపాడే బాధ్యత నాదని కలెక్టర్ బరోసా నిచ్చా రని,అన్న మాట ప్రకారం నా భూమి నా పేరిట మార్చారు. ఇంత తొందరగా( ఒక నెల లోపే) పోయిందని అనుకున్న భూమి నాది నాకు వచ్చేలా, మా వెన్నంటి ఉండి ధైర్యాన్ని అందించిన అధికారులకు అందరికీ ఆమె హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# యూనియన్ బ్యాంక్ సేవలు సద్వినియెగం చేసుకోండి.




**హైదరాబాద్** : మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు మండలంలో మట్టేవాడ పరిధిలో ఉన్న గ్రామాలు యూనియన్ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని గూడూరు యూనియన్ బ్యాంకు మేనేజర్ బన్సీలాల్ తెలిపారు.

మండలంలోని మట్టేవాడ, కొంగరిగిద్ద,శ్రీ హనుమాన్ తండా, ఊట్ల,నేల వంచ గ్రామ ప్రజలతో బ్యాంకు మేనేజర్ బన్సీలాల్ మాట్లాడుతూ బ్యాంకు ఇచ్చే రుణాలను, లోన్లు కల్పిస్తామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది గ్రామస్థుల కు కావలసిన సమాచారం అందించినందుకు అలాగే గ్రామస్తులకు లోన్లు, క్రాఫ్ లోన్లు, డ్వాక్రా లోన్లు, కల్పిస్తామని హామీ ఇచ్చిన యూనియన్ బ్యాంకు మేనేజర్ బన్సీలాల్ కు ఘనంగా గ్రామస్తులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ ఎండీ.కాసిం,సర్పంచ్. సంధ్య ఏపీఎం. రవీందర్, డిపిఆర్ఓ, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, రాములు,రమ ,రమ, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జీరో ప్లాస్టిక్ - సేవ్ సాయిల్ - డాక్టర్ జ్యోత్స్న ప్రభ




**ఎల్బీనగర్** : పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో జీరో ప్లాస్టిక్ - సేవ్ సాయిల్ అనే నినాదంతో ప్లాస్టిక్ రహిత భారతగా తీర్చిదిద్దాలని డాక్టర్ జ్యోత్స్న ప్రభ పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ దేయంగా ప్లాస్టిక్ ఫ్రీ పెన్నులు, పెన్సిల్‌లను ఇచ్చి పర్యావరణ ఆవశక్యాతను పెంపొందించాల్సిందని డాక్టర్ జయదాబేగం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనిట్ టు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్- ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి,కో-ఆర్డినేటర్ ఇంతియాజుద్దీన్ ఫారుఖీ, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఇ.శంకర్, రవీందర్, డాక్టర్ సునీత, డాక్టర్ గీత, మల్లేశం, సత్యనారాయణ, డాక్టర్ శశిధర్,డాక్టర్ సురేష్,డాక్టర్ నాగేందర్ రెడ్డి,డి.వి.రావు,బాలేష్ రెడ్డి,డాక్టర్ రామ రావు,డాక్టర్ పి.వెంకటేశ్వర్లు, డాక్టర్ అవ్వాస్ మొయిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ సేవలు సద్వినియెగం చేసుకోండి.

**మహబూబాబాద్** : మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు మండలంలో మట్టేవాడ పరిధిలో ఉన్న గ్రామాలు యూనియన్ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని గూడూరు యూనియన్ బ్యాంకు మేనేజర్ బన్సీలాల్ తెలిపారు. మండలంలోని మట్టేవాడ, కొంగరిగిద్ద,శ్రీ హనుమాన్ తండా, ఊట్ల,నేల వంచ గ్రామ ప్రజలతో బ్యాంకు మేనేజర్ బన్సీలాల్ మాట్లాడుతూ బ్యాంకు ఇచ్చే రుణాలను, లోన్లు కల్పిస్తామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది గ్రామస్థుల కు కావలసిన సమాచారం అందించినందుకు అలాగే గ్రామస్తులకు లోన్లు, క్రాఫ్ లోన్లు, డ్వాక్రా లోన్లు, కల్పిస్తామని హామీ ఇచ్చిన యూనియన్ బ్యాంకు మేనేజర్ బన్సీలాల్ కు ఘనంగా గ్రామస్తులు సన్మానించడం జరిగింది. ఈ




కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ ఎండీ.కాసిం,సర్పంచ్. సంధ్య ఏపీఎం. రవీందర్, డిపిఆర్ఓ, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, రాములు,రమ ,రమ, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్స్ సౌకర్యవంతమైన భవనం

## రాచకొండ సీపీ మహేశ్ ఎం.భగవత్



**హైదరాబాద్** :సోమవారం రోజున రాచకొండ సీపీ మహేశ్ ఎం.భగవత్ ఐపీఎస్ సైబర్ క్రైమ్ పీఎస్ ఎల్బీనగర్‌లో సైబర్ క్రైమ్స్ అదనపు భవనంను సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ కొత్త భవనంను ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది యొక్క పని సౌలభ్యం కోసం ఏర్పాటు చేయబడింది, అలాగే మహిళా అధికారులు, సిబ్బంది కోసం ప్రత్యేకమైన "సౌకర్యవంతమైన భవనం".ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ వింగ్‌కు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామని, అందులో ఈ పొడిగింపు సౌకర్యం కూడా ఒకటని పేర్కొన్నారు. విపరీతంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల పౌరులు,నెటిజన్లు అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని సీపీ సార్ సూచించారు.చాలా మంది యువత, మహిళలు సైబర్ క్రైమ్‌ల బారిన పడి వారి బారిలో చిక్కుకుని కష్టపడి సంపాదించిన డబ్బును పోగొట్టుకుంటున్నారని కూడా కోరారు. సైబర్ మోసగాళ్లు. గూగుల్, ఇంటర్నెట్ నుండి ఎలాంటి "లోన్ యాప్‌లు" డౌన్‌లోడ్ చేసుకోవద్దని, అలాగే ఎలాంటి నకిలీ లాటరీ మెసేజ్‌లు, ఫేక్ గిఫ్ట్ ఆఫర్‌లు, ఆన్‌లైన్ క్రిప్టో కరెన్సీ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్‌లు వంటి వాటి జోలికి పోవద్దని ఆయన పౌరులు,నెటిజన్‌లను హెచ్చరించాడు.ఫేస్బుక్, వాట్సప్,ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్ ఖాతాల ద్వారా కొనసాగుతున్న సైబర్ నేరాల గురించి జ్ఞానోదయం పొందడానికి, వారి సంబంధిత సమాజాలలో అవగాహన కల్పించడానికి తాను రూపొందించిన "సైబర్ యోధా" అనే ప్రత్యేకమైన కార్యక్రమంలో చేరాలని సీపీ యువతను ఆహ్వానించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో 2 బ్యాచ్‌ల సైబర్ యోధా శిక్షణా సెషన్‌లు నిర్వహించామని, ఐటీ నిపుణులు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, సమాజంలోని వివిధ వర్గాల పౌరులకు సైబర్ వాలంటీర్లకు శిక్షణ ఇచ్చామని సీపీ తెలిపారు.

# సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

**హైదరాబాద్** : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో 18 మంది లబ్ధిదారులకు సంబంధించి దేవరపల్లి మండలానికి రూ 47000, గోపాలపురం మండలానికి రూ 4,07,000, నల్లజర్ల మండలానికి రూ 1,45,000, ద్వారకా తిరుమల మండలానికి రూ 2,93,000 వెరసి రూ 8,92,000 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శాసన సభ్యులు తలారి వెంకట్రావు పంపిణీ చేశారు.

# దేవకిని సన్మానించిన మంత్రి పెద్దిరెడ్డి



**హైదరాబాద్** : వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లను సోమవారం గనులు ఖనిజాలు, ఎన్విరాన్మెంట్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. వాసవి సత్ర సముదాయాల ఆధ్వర్యంలో తిరుపతి కొత్త వీధిలో నూతనంగా నిర్మించే వాసవి నిలయం పర్మిషన్ కోసం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా నిర్మించబోయే వాసవి నిలయం పర్మిషన్ కోసం మంత్రిని కలిసామని దానికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. త్వరలోనే పరిమిషన్ ఇప్పిస్తామని అన్నారు. రాష్ట్రంలో వాసవి సత్రముల ఆధ్వర్యంలో ఎక్కడ ఏ నిర్మాణం చేపట్టిన తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని మంత్రి హామీ ఇచ్చారని అన్నారు. దేశంలో వాసవి సత్రాల ఆధ్వర్యంలో జరుగుతున్న వసతులను గూర్చి అడిగి తెలుసుకుని, వాసవి సత్రాల అభివృద్ధి చేస్తున్న దేవకి వెంకటేశ్వర్లను మంత్రి పెద్దిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, ఇల్లూరి లక్ష్మయ్య, దర్శి వాసు,బచ్చు విలాస్ మువ్వల నరసింహం, పీలేరు వేణు, తదితరులు పాల్గొన్నారు.


# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**- కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి**



**హైదరాబాద్** : మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామంలో గడప గడప తిరిగి ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. మునుగోడు గడ్డ అభివృద్ధి జరగాలంటే కెసిఆర్ అవినీతి అరాచక నిజాం నిరంకుశ పాలన పోవాలంటే కేసీఆర్ ను రాజకీయ సమాధి చేయడంతోనే తెలంగాణ అభివృద్ధి ప్రారంభమవుతుంది. కావున రాజగోపాల్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మునుగోడు నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఉప ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు



**హైదరాబాద్** : మునుగోడు ఉప ఎన్నికలలో ప్రచారంలో భాగంగా చండూరు మున్సిపాలిటీ ఎనిమిదో వార్డులో పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశానుసారంగా 8 వ వార్డు లో ఇంటింటి కి తిరుగుతూ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయమని ప్రచారం చేయడం జరిగిది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్,కంజర్ల మనోజ్, సౌరం రఘు, సదాంత్. ఖలీల్, ప్రకాష్ పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com